بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ  نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ  وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 1

సంచిక 41

వారపత్రిక బదర్ ఖాదియాన్

The Weekly BADAR Qadian TELUGU

వార్షిక చందా 300/-రూ॥

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

15 డిసెంబర్ 2016, 14 రబీఉల్ అవ్వల్ 1438 హి.ఖ, 15 ఫతహ్ 1395, హి.శ,


## అహ్మదియ్యా వార్తలు

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్ హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! (ఆమీన్)

**అహ్మద్ బేగ్ అల్లుడిని గూర్చి చేసిన భవిష్యవాణి కూడ నిబంధనలతో కూడినదేనని మేము పదే పదే ప్రకటిస్తూ వచ్చాము. అపకార శపదపు భవిష్యవాణిలో ఒకవేళ ఆ వ్యక్తి వినయ, విధేయతలను ప్రదర్శించిన లేదా భయము నొందినచో ఆ శిక్షను కొంతకాలం వరకు పొడుగించు స్వతంత్రము దేవునికి ఉండునని గుర్తుంచుకోవాలి. రాబోవు ఆపద భవిష్యరూపంలో ఉన్నను లేదా కేవలం దేవుని వరకే పరిమితమై యున్నను, దాన ధర్మాల వలన, ప్రాయశ్చిత్తము వలన దూరమవునని ప్రపంచములో గల మతాల వారందరికి తెలును.**

**(ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం)**

అహ్మద్ బేగ్ అల్లుడిని గూర్చి చేసిన భవిష్యవాణి కూడ నిబంధనలతో కూడినదేనని మేము పదే పదే ప్రకటిస్తూ వచ్చాము. ఆ నిబంధనను గూర్చి కూడ మేము ప్రకటణలలో ప్రచురించాము. **"అయ్యు హల్ మర్అతు తూబి తూబి ఫ ఇన్నల్ బలాఅ అలా అఖిబికి"** ఇవి భవిష్యవాణి పదాలు. ఈ భవిష్యవాణి ఆ మహిళ యొక్క అమ్మమ్మను గూర్చి చేయబడినది. ఈ భవిష్యవాణిని నేను ఒకసారి మౌల్వీ అబ్దుల్లాహ్ గారి సంతానములోని ఒక వ్యక్తికి బహుశా అతని పేరు అబ్దుర్రహీం లేదా అబ్దుల్ వాహిద్ కావచ్చును. సమయం కన్న ముందే హోషియార్ పూర్‌లో వినిపించాను. ఈ భవిష్యవాణి పదాల అర్థం ఇట్లు గలదు: ఓ మహిళ! నీవు పాశ్చాత్తాపం పడుము, పశ్చాత్తాపము పడుము. ఎందుకనగా నీ కూతురుకు, నీ కూతురు యొక్క కుమార్తెపై ఒక ఆపద వచ్చును. ఈ భవిష్యవాణిలోనే అహ్మద్ బేగ్ మరియు అతని అల్లుడిని గూర్చి సందేశం ఇవ్వడమైనది. కావున అహ్మద్ బేగ్ నిర్ణీత సమయంలోనే మరణించెను. 1. ఆ విధముగా ఆ మహిళ కూతురుపై ఆపద వచ్చినది. ఎందుకనగా ఆ మహిళ కూతురు అహ్మద్ బేగ్ భార్య. అహ్మద్ బేగ్ మరణంతో వారి బంధువులలో భయం పట్టుకున్నది. వారిలో గల భయం వలన వారి బంధువులలో కొందరు వినయ, విధేయతలతో దుఆ చేయమని వేడుకొనుచు నాకు ఉత్తరములు కూడ వ్రాసిరి. వారిలో గల ఈ భయం, వినయ విధేయతల వలన భవిష్యవాణి ప్రకారం వారిపై వచ్చే ఆపదను అల్లాహ్ తాలా కొంత సమయం వరకు దాటవేసెను. కాని ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ మరియు అతని మిత్రులను గూర్చి తెల్పిన భవిష్యవాణి మరియు సువార్త వాణులలో ఎక్కడ కూడ వారి మరణానికి సమయాన్ని కేటాయించలేదు. అంతేగాకా దుఆ పదాలలో నేను ఉచ్చరించిన పదాలే గలవు, కాని సువార్తవాణికి చెందిన పదాలు లేవు. ఈ సమయములోనే వారిని అంతమొందించుమని నేనే స్వయముగా దుఆ చేసితిని. అల్లాహ్ తాలా తాను ప్రకటించిన సువార్తకు కట్టుబడి ఉంటాడు గాని, మనము చేసిన దుఆలను అక్షరం పొల్లుపోకుండా నెరవేర్చాలనే విధి దేవుపై ఉండదు. అందువలనే అరబి భాషలో ప్రచురించబడిన ఆ భవిష్యవాణిలో ఫలాన రోజున లేదా ఫలాన సంవత్సరమున అతను నాశనమగుననే వ్యవదిని గూర్చి తెలుపబడలేదు. అపకార శపదపు భవిష్యవాణిలో ఒకవేళ ఆ వ్యక్తి వినయ, విధేయతలను ప్రదర్శించిన లేదా భయము నొందినచో ఆ శిక్షను కొంతకాలం వరకు పొడుగించు స్వతంత్రము దేవునికి ఉండునని గుర్తుంచుకోవాలి. ఈ అంశంపై ప్రవక్తలందరి అభిప్రాయము మరియు ప్రవక్త సాంప్రదాయమును అనుసరించు వారందరి అభిప్రాయము కూడ ఒకే విధముగా గలదు. ఎందుకనగా అపకార శపదపు భవిష్యవాణి దేవుని వైపునుండి ఒక ఆపదగా వచ్చును కావున, అవి ధాన ధర్మాల వలన ప్రాయశ్చిత్తము, పాశ్చాత్తాపం వలన దూరమవుతుంటాయి. కేవలం వ్యత్యాసమేమనగా, ఒకవేళ దేవుడు రాబోవు ఆపదను గూర్చి ఎవరికి తెలియనీయ కుండా, చివరికి తన ప్రవక్తలకు కూడ తెలియనీయకుండా తన వద్దనే ఆ విషయమును దాచుకున్నచో అప్పుడు ఆ శిక్ష, తప్పిపోని శిక్షఅని అర్థం. ఆ విషయం కేవలం దేవుని వద్దనే గోప్యముగా ఉండును. అలా కాకుండా తన ప్రవక్తలకు తన సువార్త వాణుల ద్వారా ఆ శిక్షను గూర్చి బహిరంగముగా ప్రకటించినచో అది భవిష్యవాణి అనబడును. కావున రాబోవు ఆపద భవిష్యరూపంలో ఉన్నను లేదా కేవలం దేవుని వరకే పరిమితమై యున్నను, ధాన ధర్మాల వలన, ప్రాయశ్చిత్తము వలన దూరమవునని ప్రపంచములో గల మతాల వారందరికి తెలును. అందుకే ప్రజలు కష్టాలలో ఉన్నప్పుడు ధాన ధర్మలు చేస్తుంటారు. అలా కానిచో నిష్ప్రయోజన కార్యములు ఎవరు ఎందుకు చేయగలరు. ధాన ధర్మాల వలన, పాశ్చాత్తపము, ప్రాయశ్చిత్తముల వలన రాబోవు ఆపదలు తొలిగిపోవునను నది ప్రవక్తలందరి ఏకాభిప్రాయం. ఈ విషయంలో నాకు గల అనుభవం ఏమిటనగా, కొన్ని సందర్భాలలో దేవుడు నాగూర్చి గాని, నా సంతానమును గూర్చి గాని లేకా నా మిత్రులను గూర్చి గాని ఏదేని ఆపద రాబోవు చున్నదని తెల్పినచో, నేను ఆ ఆపద నుండి కాపాడమని దుఆ చేయగా తదుపరి సువార్త వాణిల ద్వారా ఆ ఆపద తొలిగిపోయినదని సమాధానము నిచ్చును. కావున ఒకవేళ అపకార శపదపు భవిష్యవాణి కూడ నిశ్చయముగా పూర్తి గావింపవలసి యున్నచో నేను అనేక సార్లు అసత్యవంతుడిని అయ్యేవాడిని. ఒకవేళ నా వ్యతిరేకులకు. దుశ్చర్యలకు పాల్గొను వారికి, ఇలా నిందించుటకు ఇష్టపడువారికి వారు కోరుకున్నచో ఇలాంటి అనేక భవిష్యవాణులను, ఆ తరువాత వాటి ఖండనలను గూర్చిన ఆధారాలు ఇచ్చుటకు నేను సిద్ధముగా ఉన్నాను. మన ఇస్లామీ విశ్లేషణలలో మరియు బైబిల్‌లో కూడ ఇలా వ్రాయబడి యున్నది. ఒక చక్రవర్తిని గూర్చి అతని జీవితం కేవలం 15 రోజులలోనే ముగుయునని ఆ కాలపు ప్రవక్త ఒక భవిష్యవాణిని చేసెను. ఆ రోజు రాత్రియంతయు ఆ చక్రవర్తి రోదించుచు దైవ సన్నిధిలో ప్రాదేయపడెను. అందుకు అల్లాహ్ తాలా మరుసటి రోజు ఆ ప్రవక్తకు దైవవాణి ద్వారా ఆ చక్రవర్తి యొక్క జీవితను 15 రోజుల నుండి 15 సంవత్సారాలకు మార్చబడినదని తెలుపెను. నేను తెల్పిన ఈ కథ మన గ్రంధాలలో, యూదుల మరియు క్రైస్తవుల గ్రంధాలలో గలదు. ఇప్పుడు మీరే చెప్పండి, ఆ చక్రవర్తి జీవితం కేవలం 15 రోజులే మిగిలియున్నది. 15 రోజుల తదుపరి అతడు తప్పక మరణించునని ఖచ్చితముగా తెలిపిన ఆ ప్రవక్త భవిష్యవాణి అసత్యమైనదనబడునా?. అపకార శపదపు భవిష్యవాణులను రద్దుచేయు పరంపరను కొనసాగించినందున మనపై దేవుని ఉపకారము అనంతముగా కలదు. అంతేగాకా నరకంలో కూడ శాశ్వతముగా పడవేయుదురని అవిశ్వాసులను గూర్చి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో చేసిన అపకార శపదములో కూడ "ఇల్లా మాషా రబ్బుక, ఇన్న రబ్బక ఫఅలున్ లిమా యురీద్." అనగా ఒకవేళ నీ సంరక్షకుడు కోరుకున్నచో అవిశ్వాసులు శాశ్వతముగా నరకంలోనే ఉందురు. ఎందుకనగా అతడు ఆశించినది నెరవేర్చుకోగల సమర్ధుడు. కాని స్వర్గవాసుల కొరకు అలా ప్రకటించలేదు. ఎందుకనగా అది వాగ్దానము. అపకార శపదము కాదు. 2.

1), ఆశ్చర్యకర విషయమేమనగా, ప్రజలు పదే పదే అహ్మద్ భేగ్‌ను గూర్చిన భవిష్యవాణిని గూర్చియే ప్రస్తావించెదరు. కాని ఆ భవిష్యవాణిలో పూర్తి అయిన ఒక భాగమును గూర్చి ఎవరు కూడ ప్రస్తావించడం లేదు. ఎందుకనగా అహ్మద్ భేగ్ నిర్ణీత సమయంలోనే మరణంచెను. కావున మానవత్వం ఉన్నవారైనచో ఆ భవిష్యవాణికి రెండు భాగాలు గలవు, అందులో భాగము పూర్తి అయినది, మరొకటి కాలేదని ప్రచారం చేయాలి. కాని వారిలో ఉన్న ఈర్ష్య వలన న్యాయపరమైన పదాలు కూడ ఉచ్చరించడం లేదు. ఈర్ష్య కూడ ఎన్ని కష్టాలను కొని తెచ్చునో చూడుము.

2), పవిత్ర ఖుర్ఆన్‌లో అవిశ్వాసులను, విగ్రహారాధన చేయువారిని శాశ్వతముగా నరకంలో పడవేయుదును "ఖాలిదీన ఫీఆ అబదన్" అని అల్లాహ్ తాలా పదే పదే తెల్పినాడు. నరకవాసుల గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో ఇంత స్పష్టముగా తెల్పినకూడ "ఇల్లా మాషా అల్లాహ్" అని నరకవాసుల వైపున కూడ నిలిచెను. అంతేగాకా హదీస్‌లలో కూడ "యాతి అలా జహన్నమ జమనున్ లైస ఫిహా అహదున్ వ నసీముస్సబా తుహర్రికు అబువాబహా" అనగా నరకంపై కూడ ఒక సమయం వచ్చును, అందులో ఎవరు ఉండరు, ప్రాత:కాలపు గాలుల వలన నరకపు ద్వారములు గోడలకు కొట్టుకొనును. అని వ్రాసి ఉన్నది. కొన్ని పారసీక పుస్తకాలలో కూడ ఈ విషయము వ్రాయబడియున్నది.

(హఖీ ఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 194-196)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-**

మీరు రక్తం చిందించకుము అని ఉపదేశించవలసిన అవసరం నేడు నాకు లేదు. ఎందుకనగా అతి కిరాతకుడి కన్న మరెవరు అన్యాయంగా ఇతరుల రక్తంను చిందించుటకు తొందరపడుదురు. కాని అన్యాయంపై మొండి వైఖరిని ప్రదర్శించుచు న్యాయాన్ని ఖూని చేయకుము అని నేను ఆదేశించుచున్నాను. ఒకవేళ ఒక చిన్న బాలుడి నుండి గాని, లేదా మీ శత్రువు నుండి గాని, మీకు న్యాయం చేకూరుచున్నచో ఎలాంటి అప్రయోజన కరమైన వాదనలు చేయకుండ ఆ సత్యమును మీరు వెంటనే స్వీకరించుము. నిజాయితిపై నిలబడుము. సత్యంతో కూడిన సాక్ష్యముల నివ్వుము. ఏ విధముగానైతే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లోని ఈ సూక్తి "ఫజతనిబుర్రిజ్స మినల్ అవ్‌సాని, వజతనిబూ ఖౌల జ్జూర్" లో తెల్పినట్లు. అనగా విగ్రహారాధనల నుండి, అసత్యం నుండి దూరముండుడు. అసత్యం విగ్రహారాధన కన్న తక్కువ పాపము కాదు. ఏ వస్తువు అల్లాహ్ నుండి మీదృష్టిని మరలించునో, అదియే మీ మార్గములో ఒక విగ్రహం. మీ తండ్రుల, మీ మిత్రుల, మీ సోదరుల వ్యవహారంలో కూడ సత్యముతో కూడిన సాక్ష్యమును ఇవ్వుము. ఏ ఒక్కరి శత్రుత్వం కూడ మిమ్ములను సమన్యాయం చేయుటలో ద్వంద వైఖరికి ప్రేరేపించకూడదు.

పిసినారితనం, ద్వేషం, ఈర్ష్య అసూయ మరియు అశ్రద్దను వదిలివేయుము. పరస్పరం ఒకే సంఘటితముగా మారుము. పవిత్ర ఖుర్ఆన్ రెండే ఆదేశములపై ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నది. ఒకటి దైవారాధన, అనగా అల్లాహ్‌కు విధేయులై ఉండుట, మరియు అతనినే అభిమానించుట. రెండవది తమ సోదరులతో, మానవజాతితో సానుభూతిని, సోదరభావంను కల్గి యుండుట. ఇవియే గాకా మానవుడు మూడు విధములైన సామర్థ్యములను కల్గియున్నందున అల్లాహ్ తన ఆజ్ఞాలను మూడు భాగాలుగా విభజించెను. అందుకు సంబంధించిన సూక్తులు "ఇన్నల్లాహా యాముర బిల్ అదిలి, వల్ ఇహ్ సాని, వ ఇయితా యిజిల్ ఖుర్‌బా" ఈ సూక్తిలో ప్రథమముగా మీరు మీ సృష్టి కర్తను ఆరాధించు విధానంలో సరైన విధానమును, సమన్యాయమును పాటించుము. దౌర్జన్యులుగా మారకుము. అతను కాకుండ మరెవరు ఆరాధనకు అర్హులు కారు అనునది ఎంత వాస్తవమో, ప్రేమించబడుటకు, మరియు నమ్మకం కుదుర్చుకొనుటలో అతను కాకుండ మరెవరు కూడ అర్హులు కాదు అనునది కూడ అంతే వాస్తవము. ఎందుకనగా సృష్టించుచున్నందుకు, శాశ్వితంగా కొనసాగుచున్నందకు, మరియు సంరక్షించు చున్నందుకు మనపై సర్వ హక్కులు అతనికే చెందును. అందువలనే మీరు కూడ అతనికై చేయు ఆరాధనలలో, అతనిపై ఉండవలసిన అభిమానంలో, అతడు చేయుచున్న సంరక్షణలో ఇతరులెవ్వరిని భాగాస్వాములను చేయకుము. మీరు ఈ కొద్ది జాగ్రతను తీసుకొనినచో అదే మీనుండి సమన్యాయం అగును. ఇందులో ఎలాంటి పక్షపాత ధోరణిని అవలంభించ కూడదు.

ఒకవేళ ఇందులో వృద్ధి చెందగోరినచో ఉపకారపు స్థాయి గలదు. ఆ ఉపకారం ఏమనగా: మీరు అతని ఘనతకు నమ్మిన బంటులు కావలెయును, మరియు అతని ఆస్థానంలో మీరు విధేయతతో కూడిన ప్రార్ధనలు సల్పుము. మరియు అతని ఘనతను, అతని మహత్త్వమును, మరియు అతని అశేష సౌంధర్యమును స్వయంగా మీ కన్నులతో చూసినంతగా అతని ప్రేమలో లీనము కాగలరు.

దీని తదుపరి అభివృద్ధి చెందుటకు మూడవ మార్గం సామీప్యం పొందడం. అనగా నీ ఆరాధనలలో, నీ భక్తిలో, నీ వినయ విధేయతలో కల్పితములు, ఆడంభరములు ఏమాత్రం యుండకూడదు. మరియు నీవు నీ తండ్రితో వ్యవహరించినట్లు అతనితో కూడ వ్యవహరించుము. మరియు ఒక పసికందు తన మాతృమూర్తిపై కుదుర్చుకున్న ప్రేమాభిమానాల వలనే నీవు కూడ అతనిపై ప్రేమాభిమానాలను కుదుర్చుకొనుము.

రెండవ ఆదేశము ఏమిటనగా: సోదరులపట్ల, ప్రజల పట్ల సానుభూతిని ఏర్పర్చుకొనుము. ఈ సూక్తి యొక్క అర్థం ఏమనగా: మీసోధరులతో మరియు ప్రజలతో సమన్యాయం ఏర్పర్చుకోవడం. మరియు మీ హక్కులను మించి అధికంగా మీరు వారినుండి సేకరించకుము. అంతేగాక వారిపట్ల న్యాయమును అనుసరించుము.

మరల మీరు ఈ స్థాయినుండి మరొక ఉన్నతమైన స్థాయి ఎదుగుదలను ఆకాక్షించినచో ఆ తదుపరి పరోపకార స్థాయి గలదు. అనగా నీవు నీ సోదరుని చెడు చర్యలకు బదులుగా ఉత్తమమైన కార్యములను చేసి చూపుము. ఒకవేళ అతడు నీకు దు:ఖము కల్గించినచో, నీవు అతనికి సౌఖ్యమును చేకూర్చుము. అంతేగాకా పరోపకారిగా, ప్రయోజనకారిగా అతనికి చేయుతను అందించుము.

మరల సామీప్యులతో అనుబంధపు స్థాయి ఒకటి గలదు. అది ఏమిటనగా: నీవు నీ శక్తి సామర్థ్యములు ఉన్నంత వరకు నీ సోదరులకు సహాయంను చేయుము. లేదా ప్రజలకు ప్రయోజనకరమైన కార్యక్రమములను చేపట్టుము, కాని వారి నుండి ఎలాంటి ప్రతి ఫలమును ఆశించకుము. బందు ప్రీతి వలన ఒక వ్యక్తి మరొక వ్యక్తికి సహాయంను అందించిన విధముగా, నీ సహాయ కార్యక్రమాలన్నియు సహజ సిద్దమైనవిగా, ఎలాంటి షరతులు లేనివిగా, నీనుండి అమలు కావలెయును. సమాజ సేవా కార్యక్రమాలలో స్వార్థం, స్వప్రయోజనం లేకుండా, నిస్వార్ధముగా, ఎలాంటి ఆర్భాటం లేకుండ, ఇతరులను ఒత్తిడికి గురిచేయకుండ, కృతజ్ఞత ఆశించకుండ కేవలం స్వచ్ఛమైన మనస్సుతో, సేవా దృక్ఫదంతో చేపట్టినచో వాస్తవానికి గుణగణాలలో ఇదే ఉన్నతమైన స్థాయి.

ప్రియులారా! నేను ఈ గ్రంధములో పేర్కొనిన మన ఈ సంస్థ సోదరులతో, ఒకవేళ తరువాత కాలంలో వీరిలో నుండి ఏవరినైన అల్లాహ్ తిరస్కరించినచో వారిని మినహాయించి మిగిలిన వారందరి పట్ల అభిమానమును ఏర్పర్చుకొనుము. ఎప్పటివరకైతే వారు ఈ సంస్థ నిబంధనలకు విరుద్ధముగా నడుచుకొనరో అప్పటి వరకు వీరిని మీ అవయువాలుగా భావించుకొనుము. కాని ఏవ్యక్తి అయితే వంచనతో జీవించునో,మరియు తాను చేసిన వాగ్దానము లన్నింటికి భిన్నంగా, లేదా మరే ఇతర తలవంపులతో తమ సోదరులకు బాధను కల్గించునో, లేదా అపోహాలను సృష్టిస్తు, బైఅత్ నిబంధనలకు విరుద్దమైన జీవనశైలి నుండి భయటకు రానిచో అట్టివాడు తన కర్మల వలన ఈ జమాఅత్‌లో లేనట్లుగా భావించుము. వారిని గూర్చి చింతించకుము.

ఇస్లాం యొక్క పూర్తి రూపము మీ అస్థిత్వం ద్వారా బహిర్గతము కావలెయును. మరియు మీరు సల్పిన సాష్టాంగముల చిహ్నములు మీ నొదిటిపై కనిపించవలెను. మరియు మీలో దైవభౌత్యం కల్గవలెను. అంతేగాకా ప్రాపంచీకులు వివేకవంతముగా భావించే నిదర్శనాలు ఒకవేళ పవిత్ర ఖుర్ఆన్, మరియు హదీస్‌లకు భిన్నంగా ఉన్నచో వాటిని స్వీకరించకుము. నిశ్చయముగా అట్టి వివేకం దారి తప్పినదని భావించుము. దైవత్వంపై ఆధారపడుము. నమాజ్‌లను సల్పుము. మరియు దైవాదేశాలకు నీవు ప్రథమ ప్రాధాన్యత నివ్వుము. ఇస్లాం కొరకు బాధలను సహించుము. "వలా తమూతున్న ఇల్లా వ అంతుం ముస్లిమూన్" **(ఇజాలే అవ్‌హాం, రుహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 549-552)** ✡✡✡

# జుమా ప్రసంగము

## తహ్రీకె జదీద్ 83వ సంవత్సర శుభ ప్రకటన

"ప్రపంచములో మానవుడు ధనమును ఎంతో ప్రేమించును. అందుకే స్వప్నములో ఎవరైనా తన కాలేయం తీసి ఇచ్చినట్లు చూసినచో దాని అర్థము ధనము అని స్వప్న అర్థములో వ్రాసియున్నది". ఇట్లనిరి. "కనుక నిజమైన నిష్టాపరత, విశ్వాసమును పొందుటకు لَنۡ تَنَالُوا الۡبِرَّ حَتّٰی تُنۡفِقُوۡا مِمَّا تُحِبُّوۡنَ (ఆలె ఇమ్రాన్:93) అనగా మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మ మార్గమున వినియోగించనంత వరకు నిజమైన పుణ్యమును పొందలేరని చెప్పెను". ఇట్లనిరి. "ఎందుకనగా ప్రజల పట్ల సహానుభూతి, ప్రేమపూర్వక వ్యవహారములో అధిక భాగము ధనము వినియోగించుటతోనే ముడిపడియున్నది.

ధనమును కూడబెట్టుట, దానిని కేవలం తన విశ్రాంతి, వసతుల కొరకు వినియోగించుటయే ఆనందము, సుఖము కొరకు కారణమగునని నేడు ప్రపంచము భావించుచున్నది. నిస్సందేహముగా అల్లాహ్ తఆలా ప్రాపంచిక వనరులు, వసతులను మానవుని కొరకు పుట్టించినను జీవిత అసలు ఉద్ధేశము అల్లాహ్ తఆలా అభీష్టము, నిష్టాపరతను అనుసరించుట, అల్లాహ్ తఆలా హక్కును చెలించుట, మానవుల హక్కును చెల్లించుటయేనని ధార్మిక నిజమైన భావన, అవగాహన కలిగిన వారు భావింతురు.

చందాల కొరకు పవిత్ర ధనము ఎంతో అవసరము. సక్రమమైన పద్ధతిలో సంపాదించిన తమ పవిత్రమైన ధనము నుండే ఇవ్వాలని అల్లాహ్ తఆలా తెలిపెను. మోసము చేసి, పన్ను ఎగ్గొట్టి లేదా మరే ఇతర తప్పుడు పద్ధతితో సంపాదించిన ధనము కాకూడదు. ఇది తప్పుడు పద్ధతిలో సంపాదించిన ధనము కాదని తెలిసిన వారి నుండే ఈ చందాలు కూడ తీసుకోబడును. లేనిచో జమాఅత్ వ్యవస్థ చందా తీసుకోదు. అయినను తీసుకున్నచో నాకు తెలియగా ఎట్టి పరిస్థితిలోనైనా చందా తిరిగి ఇవ్వబడును లేదా ఆయా పదవిదారులను తొలగించబడును. త్యాగము చేసి ఇచ్చుట, పవిత్రమైన ధనములో నుండి ఇచ్చుటయే ముఖ్యమైన విషయము. అప్పుడే అందులో శుభము కలుగును.

అల్లాహ్ తఆలాను నమ్ముచు అతని కొరకు త్యాగము చేసినవారికి అల్లాహ్ అనంతముగా ప్రసాదించును. త్యాగము చేయువారిని అల్లాహ్ తఆలా ఎలా అనుగ్రహించుచున్నాడోనను ఈ ఒక్క విషయమే సత్యాన్వేషులకు సాక్ష్యముగా అహ్మదియ్యత్ సత్యమునకు సరిపోవును. ఎందుకనగా ఈ చందాలు అల్లాహ్ తఆలా ధర్మ ప్రచారము కొరకు ఖర్చు చేయబడును.

ఇండియాలోని మొదటి 10 రాష్ట్రములు. వీటిలో మొదటి నంబరున (1) కేరళ మరల (2) కర్నాటక మరల (3) ఆంధ్ర ప్రదేశ్ మరల (4) తమిళనాడు మరల (5) జమ్మూకాశ్మీర్ మరల (6) ఒడిశా మరల (7) పంజాబ్ (8) బంగాల్ (9) ఢిల్లీ (10) మహారాష్ట్ర. కొన్ని సంవత్సరముల నుండి ఇండియాలో చాలా అభివృద్ధి జరుగుచున్నది. గతములో ఇక్కడ చాలా వెనుకబడి యుండిరి.

తహ్రీకె జదీద్ ఆర్థిక వ్యవస్థలో అంతర్జాతీయ అహ్మదియ్యా జమాఅత్ ఒక కోటి 9 లక్షల 33 వేల స్టెర్లింగ్ పౌండ్ల త్యాగము చేయు అనుగ్రహము లభించినది. అల్‌హందులిల్లాహ్

చందాదారులలో కూడ ఈ సంవత్సరం దైవ కృపానుసారము 90 వేల మంది అధికమైనారు. పాల్గొన్న వీరందరి ధనముల, కుటుంబములలో అల్లాహ్ తఆలా అనంత శుభము కలిగించుగాక! **( ఆమీన్)**

**సయ్యిద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 11 నవంబర్ 2016 ( 11 నభువ్వత్ 1395 హి.షు) తేదీన కెనడాలో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشۡهَدُ أَنۡ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَ رَسُوۡلُهٗ

أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ - بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعَالَمِيۡنَ ۔ اَلرَّحۡمٰنِ الرَّحِيۡمِ ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ ۔

اِيَّاكَ نَعۡبُدُ وَ اِيَّاكَ نَسۡتَعِيۡنُ ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ ۔

صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ ۔

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సందర్భమున ధన త్యాగములను వివరించుచు ఇట్లనిరి.

"ప్రపంచములో మానవుడు ధనమును ఎంతో ప్రేమించును. అందుకే స్వప్నములో ఎవరైనా తన కాలేయం తీసి ఇచ్చినట్లు చూసినచో దాని అర్థము ధనము అని స్వప్న అర్థములో వ్రాసియున్నది". ఇట్లనిరి. "కనుక నిజమైన నిష్టాపరత, విశ్వాసమును పొందుటకు لَنۡ تَنَالُوا الۡبِرَّ حَتّٰی تُنۡفِقُوۡا مِمَّا تُحِبُّوۡنَ (ఆలె ఇమ్రాన్:93) అనగా మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మ మార్గమున వినియోగించనంత వరకు నిజమైన పుణ్యమును పొందలేరని చెప్పెను". ఇట్లనిరి. "ఎందుకనగా ప్రజల పట్ల సహానుభూతి, ప్రేమపూర్వక వ్యవహారములో అధిక భాగము ధనము వినియోగించుటతోనే ముడిపడియున్నది. మానవుల, ప్రాణుల సహాయము విశ్వాసములోని రెండవ భాగము. ఇది లేనిదే విశ్వాసము సంపూర్ణము, దృఢము కాదు". ఇట్లనిరి. "త్యాగము చేయనిదే ఇతరులకు ఎలా లాభము కలిగించవచ్చును. ఇతరుల లాభము, సహాయము కొరకు త్యాగము చేయుట అనివార్యము. ఈ సూక్తి لَنۡ تَنَالُوا الۡبِرَّ حَتّٰی تُنۡفِقُوۡا مِمَّا تُحِبُّوۡنَ లో ఈ త్యాగ బోధన మార్గదర్శనము చేయనైనది. ధనమును అల్లాహ్ తఆలా మార్గములో వినియోగించుట కూడ మానవునికి ఒక అదృష్టము, నిష్టాపరత ప్రామాణికము, చిహ్నమగును".

(మల్ఫూజాత్ సంపుటి 2 పుట 95-96, ఎడిషన్ క్రీ.శ. 1985, ముద్రణ ఇంగ్లాండ్)

మరో పంక్తి కూడ గలదు. దానిని కూడ చదువుతాను.

వారిట్లనిరి. "తాత్కాలిక ఇబ్బందులను భరించనిదే నిజమైన ఆనందమునకు కారణమైన అల్లాహ్ తఆలా ప్రసన్నత లభించదు". ఇట్లనిరి. "అల్లాహ్ తఆలా ప్రసన్నతను పొందుటకు బాధను లెక్క చేయనివారు శుభముగల వారు. ఎందుకనగా ఈ తాత్కాలిక బాధ తరువాత శాశ్వత ఆనందము, శాశ్వత విశ్రాంతి విశ్వాసికి లభించును".

(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 76, ఎడిషన్ క్రీ.శ. 1985, ముద్రణ ఇంగ్లాండ్)

ధనమును కూడబెట్టుట, దానిని కేవలం తన విశ్రాంతి, వసతుల కొరకు వినియోగించుటయే ఆనందము, సుఖము కొరకు కారణమగునని నేడు ప్రపంచము భావించుచున్నది. నిస్సందేహముగా అల్లాహ్ తఆలా ప్రాపంచిక వనరులు, వసతులను మానవుని కొరకు పుట్టించినను జీవిత అసలు ఉద్ధేశము అల్లాహ్ తఆలా అభీష్టము, నిష్టాపరతను అనుసరించుట, అల్లాహ్ తఆలా హక్కును చెలించుట, మానవుల హక్కును చెల్లించుటయేనని ధార్మిక నిజమైన భావన, అవగాహన కలిగిన వారు భావింతురు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వివరించిన సూక్తిలో అల్లాహ్ తఆలా ఈ అంశమును ప్రస్తావించినాడు. అనగా పుణ్యములు చేసినప్పుడే అసలు సంతోషము కలుగును. ధనము కూడబెట్టడంతో లభించదు. మీకు ప్రియమైన దానిని అల్లాహ్ తఆలా, అతని ప్రాణుల కొరకు వినియోగించనంత వరకు మీరు తమ నిజమైన ప్రామాణికమును పొందలేరు.

ధనము, ఆస్తిని మానవుడు ప్రేమించునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తెలిపిరి. నేడు మనము గమనించినచో ప్రపంచములోని పీడనము, కుట్రలు, ఆందోళనకు కారణము ధనమును గుడ్డిగా ప్రేమించుటయేనని తెలియును. తన వద్దకు చాలా ధనము వచ్చినచో దానిని ఎలా వినియోగించాలో కూడ ఒక ప్రాపంచికునికి తెలియదు. నిస్సందేహముగా అభివృద్ధి చెందిన దేశములనబడు పశ్చిమ దేశములలో పెద్ద పెద్ద ధనికులు కూడ యున్నారు. వీరికి గల ఖర్చులు ఏమిటి. ఇక్కడ ఖర్చు చేయుటకు వారికి గల వస్తువులలో casino గలవు. అక్కడికి వెళ్లి వారు ఆడంబరముల కొరకు ఖర్చు చేస్తారు. జూదములపై ఖర్చు చేస్తారు.

ముస్లిమ్ దేశముల స్థితి కూడ ఇలాగే యున్నది. ముస్లిములైన ప్రజలు కూడ ఇక్కడికి వచ్చి ఆడంబరములు జరుపుకొందురు, ఖర్చు చేస్తారు. వాస్తవానికి తమ దేశములలో ఇటువంటి విచ్చలవిడిగా ఖర్చు చేయు ప్రదేశమలు గలవు. కొంత కాలము క్రితం ఒక ఐస్ క్రీమ్ ప్రకటనను నేను చూచితిని. అది దుబాయి హొటల్ ప్రకటన. రెండు లేదా మూడు ముద్దలు గల ఒక ఐస్ క్రీమ్ ధర ఎనిమిది వందల యాభై డాలర్లు అని వ్రాసి యుండెను. ఇందులో ఫలానా ప్రాంత సాఫ్రాన్ వాడబడినది. ఫలానా ప్రాంతములోని ఫలానా వస్తువు వాడబడినది. దీనిపై స్వర్ణ కాగితము ఎక్కించబడినది. ఎనిమిది వందల యాభై డాలర్లలో ఒక పేద కుటుంబము చాలా సంతోషముగా కాలము వెల్లదీసుకొనును. కాని వీరు ఒక కప్పు ఐస్‌క్రీమ్ తినుటకు ఖర్చు చేయుచున్నారు. లెక్కలేనన్ని డబ్బులు యున్న వారికి ఖర్చు ఎలా చేయాలో, ఎలా దానితో మనశ్శాంతి పొందాలో కూడ తెలియదు. నిస్సందేహముగా వీరు కూడ ఖర్చు చేస్తారు. కాని అల్లాహ్ తఆలా అభీష్టమును పొందుటకు, పుణ్యముల కొరకు కాక తమ ఆడంబరముల కొరకు, సుఖము కొరకు ఖర్చు చేస్తారు.

అల్లాహ్ తఆలా చెప్పిన విషయమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు వివరించిరి. యదార్థమైన దైవ భీతిని, విశ్వాసమును పొందుటకు, అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు, విశ్వాసములో ముందడుగు వేయుటకు ఈ వృథా, ఆనందముల కొరకు ఖర్చు చేసే బదులు ప్రజా సేవ, వారితో సత్ప్రవర్తన కొరకు ఖర్చు చేయుము. లేనిచో అల్లాహ్ తఆలా ప్రీతిని పొందలేరు. ప్రజా సేవలో అవసరమున్న వారి అవసరాలను గుర్తించడమే కాక వారిని ధర్మము, విశ్వాసము, అల్లాహ్ తఆలాకు సమీపమున చేర్చుటకు కూడ ప్రయత్నించబడును. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వ్యాకులత చెందే విషయమును పవిత్ర ఖుర్ఆన్‌లో కూడ ప్రస్తావించబడెను. నీవు ప్రజల స్థితిని చూచి తనను తాను నాశనం చేసుకొందువా ? అని అల్లాహ్ తఆలా కూడ వారిని వారించెను. ఏ స్థితిని చూచి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వ్యాకులత చెందేవారు. వారు అల్లాహ్ తఆలా నుండి దూరముండు, విశ్వాసము నుండి దూరముండు వారి స్థితియే అది. వీరు విశ్వసించకుండా యుండి అల్లాహ్ తఆలా శిక్షకు గురగుదురని వారు సల్లల్లాహు అలైహి వసల్లం తమను తాము బాధలో పడేసుకునేవారు.

నేటి కాలములో కూడ ఇతర ఇహలోక అవసరాలకే కాక నిరుపేదల సహాయము కొరకు ఖర్చు చేయవలసిన అవసరమున్నది. అహ్మదీయులైన మనము ఆధ్యాత్మిక అవసరాలను పూర్తి చేయుట కొరకు కూడ ఖర్చు చేయవలసి యుండును. ఎందుకనగా మార్గదర్శన ప్రచారమును సంపూర్ణము చేయు కార్యము ఇప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు అప్పగించబడెను. సర్వ మానవుల కొరకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెచ్చిన మార్గదర్శనమును వ్యాపింపజేయుటకు వారు సల్లల్లాహు అలైహి వసల్లం వ్యాకులత చెందుచుండిరి. దానిని పూర్తి చేయు కాలమిది. ఎందుకనగా ఇప్పుడు వసతులు అందుబాటులో యున్నవి. ఈ కార్యము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు అప్పగించినట్లే ఇప్పుడీ కార్యము వారిని విశ్వసించేవారికి అప్పగించబడినది. మేము ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిస్తామని ప్రతిజ్ఞ చేసినవారికి అప్పగించబడెను. ధనికులు తమ ఆనందము కొరకు ఖర్చు చేస్తారు. వారి వద్ద ఎంత అధికముగా ధనము యున్నదనగా ఏమి ఖర్చు చేయాలి, ఎలా ఖర్చు చేయాలో కూడ వారికి అంతబట్టడం లేదు. అవసరాలన్ని పూర్తి చేసుకున్న తరువాత కూడ ఈ ధనమును ఏమి చేయాలో వారికి అర్థం కావడం లేదు. ఎందుకనగా సాధారణంగా వారు ధర్మము, ప్రజా సేవ దృక్పథము కలిగి యుండరు. కనుక అప్పుడు ఆనందములు, అనర్థ విషయములు తప్ప ఏమియును కనిపించవు. కాని నిజమైన పుణ్యము పొందుటకు తనకు బాధ కలిగించుకొని కూడ మిగిలిన ధనము మాత్రమే కాదు మీకు ప్రియమైన ధనమును ఖర్చు చేయాలని అల్లాహ్ తఆలా సూచించిన విధముగా విశ్వాసి ఖర్చు చేయును. న్సిందేహముగా కొందరు ధనికులు కూడ కొన్ని సేవా సంస్థలలో ఖర్చు చేస్తారు. దాన ధర్మాలు కూడ చేస్తారు. కాని వారి ఖర్చు వారి ఆదాయము కంటే చాలా తక్కువ యుండును. మరో విషయమేమనగా క్రమం తప్పకుండా వారు ఖర్చు చేయరు. వాస్తవానికి క్రమం తప్పకుండా సదుద్దేశములను పూర్తి చేయుటకు పుణ్యములను సంపాదించుటకు విశ్వాసి మాత్రమే ఖర్చు చేయును. ఈ కాలములో ఇస్లాం ప్రచారము కొరకు, ఒక విధానముగా ఖర్చు చేయు విశ్వాసుల జమాఅత్ అహ్మదియ్య జమాఅత్ మాత్రమే గలదు. ఇందులో వివిధ రకాలుగా ప్రచార కార్యములు, ప్రజల పట్ల సహానుభూతితో వారి హక్కులు చెల్లించుటకు ఖర్చు చేయబడును. బాధలు భరించి ఈ ఖర్చులు చేయువారు చాలా మంది యున్నారు. ఈ ఖర్చుతో అల్లాహ్ సామీప్యము, అతని ప్రసన్నత లభించుటయే కాక సరియైన రీతిలో ఖర్చు అగుననే సంతృప్తి కూడ గలదు. జమాఅత్ ఆర్థిక వ్యవస్థ, ఖర్చు చేసే విధానము చాలా మెరుగ్గా యున్నదని ఇతరులు కూడ అంగీకరించక యుండలేరు.

మన కబాబీర్ ముబల్లిఘ్ గారొక సంఘటన వ్రాసినారు. యురోషిలం యూనివర్సిటి ఇద్దరు విశ్రాంత ప్రొఫెసర్లు తమ విదేశీ అతిథులైన మిత్రులతో మన మిషన్ హౌజ్ కబాబీర్‌నకు వచ్చిరి. వారితో జమాఅత్ గురించి సంభాషించే అవకాశము లభించినది. జమాఅత్ వ్యవస్థ గురించి తెలుపబడెను. ఆ అతిథులలో ఒకరు ఆస్ట్రియాకు చెందిన ప్రొఫెసర్ కూడ యుండిరి. వారిట్లనిరి. అహ్మదియ్య జమాఅత్ గురించి నాకు నచ్చిన అన్నిటి కంటే మంచి విషయమేమనగా మీ జమాఅత్ ఆర్థిక వ్యవస్థ చాలా పవిత్రముగా, స్పష్టముగా యున్నది. కేవలం పవిత్ర ధనముతోనే విప్లవము సృష్టించుట బహుశా మీ అదృష్టములోనే వ్రాసియున్నది. ఇందుకు మీకు శుభాకాంక్షలు తెలుపుచున్నాను.

చందాల కొరకు పవిత్ర ధనము ఎంతో అవసరము. సక్రమమైన పద్ధతిలో సంపాదించిన తమ పవిత్రమైన ధనము నుండే ఇవ్వాలని అల్లాహ్ తఆలా తెలిపెను. మోసము చేసి, పన్ను ఎగ్గొట్టి లేదా మరే ఇతర తప్పుడు పద్ధతితో సంపాదించిన ధనము కాకూడదు. ఇది తప్పుడు పద్ధతిలో సంపాదించిన ధనము కాదని తెలిసిన వారి నుండే ఈ చందాలు కూడ తీసుకోబడును. లేనిచో జమాఅత్ వ్యవస్థ చందా తీసుకోదు. అయినను తీసుకున్నచో నాకు తెలియగా ఎట్టి పరిస్థితిలోనైనా చందా తిరిగి ఇవ్వబడును లేదా ఆయా పదవిదారులను తొలగించబడును. త్యాగము చేసి ఇచ్చుట, పవిత్రమైన ధనములో నుండి ఇచ్చుటయే ముఖ్యమైన విషయము. అప్పుడే అందులో శుభము కలుగును. ఇది ఇతరులకు చెప్పబడినప్పుడు ఈ ప్రొఫెసర్ వలె వారు కూడ అంగీకరిస్తారు. విప్లవము సృష్టించేవారు వీరేనను విషయము ఆ ప్రాపంచికునికి కూడ కనిపించినది.

మనము సదుద్దేశములు కలిగియున్నంత వరకు, మనము పవిత్ర ధనమును సంపాదించుటకు ప్రయత్నించుచు దానిని అల్లాహ్ తఆలా మార్గములో వినియోగించినప్పుడే మనము నిశ్చయముగా విప్లవము సృష్టించుటకు కారకులగుదుము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తో ఈ వాగ్దానము అల్లాహ్ తఆలా చేసినందున ఈ విప్లవము మన అదృష్టములో వ్రాసియున్నది. మనము ఏదో ప్రాపంచిక విప్లవము సృష్టించుట కాదు ఆధ్యాత్మిక విప్లవము మనము సృష్టించవలెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సందేశమును ప్రపంచములో అందించవలెను. దైవ ఏకత్వమును ఏర్పాటు చేయవలెను. ప్రజల హక్కులను చెల్లించవలెను. ఇవేవో మానవ మాటలు కావు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో అల్లాహ్ తఆలా స్వచ్ఛమైన, హృదయపూర్వక ప్రేమికుల సమూహమును పెంచుటకు వాగ్దానము చేసెను. ఈ కార్యమును వారే పూర్తి చేయుదురు. వారీ కార్యమును పూర్తి చేయుటకు ప్రతి త్యాగమును సమర్పింతురు.

తమ జమాఅత్ విశ్వసనీయతను ప్రస్తావించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. “ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు చూపిన విశ్వసనీయత, స్వచ్ఛత ఉదాహరణ ప్రపంచ చరిత్రలో కనిపించదు. వారి కొరకు అన్ని రకాల బాధలను భరించుటను వారు సులభముగా భావించిరి. తుదకు ప్రియమైన మాతృభూమిని విడిచి పెట్టిరి. తమ ఆస్తి పాస్తులు, బంధవుల నుండి దూరమైమరి”. ఇట్లనిరి. “ఇలాగే నా జమాఅత్‌ను ఇదే స్థాయి, సామర్థ్యము మేరకు నేను చూచున్నాను” అనగా జమాఅత్ ఎంతెంత విశ్వాసమో, వారి స్థితి ఎట్లున్నదో అనుచరుల స్థాయి ఎంతో ఉన్నతముగా యుండెను. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హస్తమున బైఅత్ చేయు ఈ కాలపు అనుచరుల స్థాయి కూడ చాలా గొప్పగా యుండెను. ఇట్లనిరి. “ఆ స్థాయి, అంతస్తు మేరకు ఒక ఉత్సాహము అనుగ్రహించెను. కనుక వారు విశ్వసనీయత, స్వచ్ఛత ఉదాహరణ చూపుచున్నారు”.

(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 336,337. ఎడీషన్ 1985, ముద్రణ ఇంగ్లాండ్)

జమాఅత్ ధన త్యాగములను ప్రస్తావించుచు వారిట్లనిరి. “నా ధార్మిక ఉద్దేశములు, లక్ష్యముల సమయమున సదా విశాల హృదయముతో చందా చెల్లించుచున్నారు”. ఇట్లనిరి. “దాదాపు ప్రతి వ్యక్తి తన స్థోమతి, శక్తి మేరకు పాల్గొనుచున్నాడు. ఎంతటి విధేయత, వినమ్రతతో వారీ చందాలిచ్చుచున్నారో అల్లాహ్ తఆలా బాగుగా ఎరుగును”. ఇట్లనిరి. “అనుచరులు కొరత కాలములో చూపిన సత్యము, విశ్వాసమును మన జమాఅత్ చూపినదని నాకు బాగుగా తెలుసు”. (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 338 ఎడీషన్ 1985 ముద్రణ ఇంగ్లాండ్). అనగా ఇబ్బందికర సందర్భమున ఎలా చూపుచున్నారు. జమాఅత్ సభ్యుల త్యాగ ప్రామాణికమును చూచి వీరెలా ఇంత త్యాగము చేస్తారని ఒక

సందర్భమున వారు ఆశ్చర్యమును కూడ వ్యక్తపరచిరి.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం తమను విశ్వసించే వారిలో ఎటువంటి విప్లవము సృష్టించినారనగా ప్రాపంచిక కోరికలను వీడి, వెనుకకు నెట్టి ధర్మమునకు ప్రాధాన్యతనిచ్చే విధముగా యుండెను. కాని వారి హస్తమున నేరుగా బైఅత్ చేసిన వ్యక్తులలో వారు ఏర్పాటు చేసిన త్యాగము చేయు స్ఫూర్తి అంతమైనదా ? ఇలా అయినచో లేదా ఇలా జరిగినచో జమాఅత్ అడుగులు అభివృద్ధి ఎన్నడు చెందేది కాదు. అభివృద్ధి వైపు అడుగు పడేది కాదు. భూ అంచుల వరకు నీకు గౌరవముతో ఖ్యాతిని ప్రసాదింతునని కూడ అల్లాహ్ తఆలా వారితో వాగ్దానము చేసియుండెను. ఇందుకు విధేయత, విశ్వసనీయత, త్యాగములు చేయు జమాఅత్ అవసరముండెను. వారి తరువాత ఖిలాఫత్ వ్యవస్థ ప్రారంభమై వారి కార్యమును పూర్తి చేయును, విధేయులు దానితో కలిసి ఈ కార్యమును పూర్తి చేయుదురని వారు అల్లాహ్ తఆలాతో వార్తనందుకొని శుభవార్త కూడ ఇచ్చియుండిరి. అల్లాహ్ తఆలా తన వాగ్దానమును ఎలా పూర్తి చేయుచున్నాడో మనము చూస్తున్నాము. ఖిలాఫత్‌తో కలిసి ప్రాణము, ధనము, సమయమును త్యాగము చేయుచున్న విధేయుల ఒక జమాఅత్ గలదు.

నేడు నేను తహ్రీకె జదీద్ నూతన సంవత్సరమును ప్రకటింతును. కనుక ధన త్యాగము చేయుట గురించి త్యాగము చేయువారి కొందరి సంఘటనలను నేను ప్రస్తావింతును. కేవలం ధనిక దేశములే కాదు, పేద దేశములు, ఇప్పుడిప్పుడే ప్రవేశించిన క్రొత్త అహ్మదీయులు కూడ అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత అల్లాహ్ తఆలా వారి హృదయాలను ఎలా తిప్పినాడో, ఇబ్బంది యున్నను త్యాగములలో ముందడుగు వేయుచున్నారో ఆశ్చర్యము కలుగును.

ముబల్లిఘ్ ఇంచార్జి గనీ కనాకరీ ఇట్లు వ్రాసిరి. ఇక్కడొక జమాఅత్ సోంపయాదీ (Soumbouyady) గలదు. దీని మస్జిద్ ఇమామ్ తమ మస్జిద్‌తో సహా ఈ సంవత్సరం జమాఅత్‌లో చేరినారు. వారికి జమాఅత్ ఆర్థిక వ్యవస్థ, తహ్రీకె జదీద్ ప్రాముఖ్యత గురించి మొ॥ చెప్పబడగా వారిట్లనిరి. నేను కూడ స్వయముగా చందా, జకాత్ గురించి చాలా ఉపన్యాసములు ఇచ్చినాను. కాని ఇంత దృఢమైన, క్రమబద్ధమైన ఆర్థిక వ్యవస్థను నేనెక్కడ చూడలేదు. ఇటువంటి వ్యవస్థ గురించి ఎక్కడా కూడ వినలేదు. కనుక వారు వెంటనే చందా చెల్లించిరి. ఇక ముందు కూడ మా జమాఅత్ మొత్తం ప్రతి నెల చందా చెల్లించునని మీతో వాగ్దానము చేయుచున్నానని అనిరి. వీరు పేద ప్రాంతములకు చెందినవారు. యూరప్‌లో లేదా పశ్చిమలో గల బీద ప్రామాణికము కంటే చాలా క్రింది స్థాయి నిరుపేదలు. కాని త్యాగములో అందరి కంటే గొప్ప ఉన్నత స్థాయికి చేరినవారు.

ఇది కేవలం ఒక్క దేశమునకు చెందిన సంఘటన కాదు. ప్రపంచములోని అనేక దేశములలో ఇదే స్ఫూర్తి కొనసాగుచున్నది. ఇంతకు ముందు గనీకనాకరీ ప్రస్తావన జరగగా ఇప్పుడు ఆయురికోస్ట్ ముబల్లిఘ్ గారిట్లు వ్రాసిరి. ప్రచారము కొరకు మేమొక గ్రామము కోపంగె (Kopingue) వెళ్లినాము. వారికి జమాఅత్ సందేశము అందించినాము. స్త్రీ పురుషులందరు మా మాటలను ఎంతో శ్రద్ధతో విన్నారు. ఒక మిత్రులు ఇట్లనిరి. ఇంతకు ముందు కూడ ఇక్కడికి చాలా మంది ప్రచారము కొరకు వచ్చినారు. కాని ఇంతటి అందమైన సందేశమును మేమెన్నడు వినలేదు. దీని తరువాత సుమారు మూడు వందల మంది అప్పుడే జమాఅత్‌లో ప్రవేశించినారు. ఆ తరువాత వారికి జమాఅత్ ఆర్థిక వ్యవస్థ, తహ్రీకె జదీద్ గురించి చెప్పబడెను. మాట్లాడుచుండగా నేడు తహ్రీకె జదీద్ సంవత్సరపు చివరి రోజు అని ప్రస్తావన వచ్చెను. కనుక గ్రామ సర్పంచి, ఇమామ్ గ్రామస్తులతో ఇట్లనిరి. మనము నిస్సందేహముగా నేడే అహ్మదియ్యత్‌లో చేరినాము. కాని ఎట్టి పరిస్థితిలోనైనా మేము ఈ పవిత్ర ఉద్యమములో పాల్గొంటాము. కనుక గ్రామస్థులు వెంటనే పది వేల ఫ్రాంక్ రూపాయలు జమ చేసి తహ్రీకె జదీద్‌లో చెల్లించినారు.

ఆఫ్రికాలోని దేశము తన్జానియాలోని మవాన్జ రీజన్‌కు చెందిన త్యాగమునకు చెందిన మరొక సంఘటన గలదు. అక్కడి ఒక మిత్రుని తహ్రీకె జదీద్ చందా వాగ్దానము రెండు లక్షల షిలింగ్ యుండెను. వారు ఒక లక్ష షిలింగ్ చెల్లించియుంటిరి. ఇంకా ఒక లక్ష బకాయా యుండెను. వారిట్లు తెలిపిరి. మీరు ఇంకా ఒక లక్ష షిలింగ్ చందా చెల్లించాల్సి యుంది. తహ్రీకె జదీద్ ఆర్థిక సంవత్సరం ముగియ బోతున్నదని అక్టోబర్‌లో నాకు అమీర్ గారు సూచించిరి. ప్రస్తుతం నేను ప్రయాణంలో యున్నాను. ఏదో ఒక రకంగా ఏర్పాటు చేస్తానని నేను వారికి చెప్పితిని. కనుక ఒక బస్ డ్రైవర్ ద్వారా నేను ఆ నగదును పంపించి ఇట్లంటిని. నేను తప్పక చెల్లించవలసిన నా చందా ఇది. అక్కడికి చేరుకోగానే ముఅల్లిమ్‌కు ఈ నగదును ఇచ్చివేయుము. అతని పేరు చెప్పి, చిరునామా ఇచ్చినాను. ఆ బస్ డ్రైవర్ బస్ స్టాండ్ చేరుకోగానే అతడు ముఅల్లిమ్ గారికి ఫోన్ చేసి మీ న్యాసము నా వద్ద యున్నది. వచ్చి తీసుకోగలరని చెప్పెను. ఆ ముఅల్లిమ్ నగదు తీసుకోవడానికి వెళ్లగా నేను కూడ అహ్మదీ కాదలచుకున్నానని ఆ బస్ డ్రైవర్ చెప్పెను. ఆ బస్ డ్రైవర్ భార్యా పిల్లలు ఇంతకు ముందే అహ్మదీ అయి యుండిరి. సంతృప్తి కలగడం లేదని అతను స్వయముగా అహ్మదీ కాలేదు. అతడిట్లనెను. ఈ విషయము నన్ను ఎంతో ప్రభావితం చేసినది. మానవుడు ధనమును ప్రేమించు ఈ ఆధునిక యుగంలో వీరు కడు పేద ప్రాంతములకు చెందినవారము. దైవ మార్గములో నగదును ఖర్చు చేసి నిజమైన ఆనందములు, మనశ్శాంతి పొందువారిని అల్లాహ్ తఆలా ఎలా పుట్టించినాడో ఆశ్చర్యము కలుగుతుంది. బస్ డ్రైవర్ ద్వారా తన చందా పంపించిన అహ్మదీ మిత్రుడు ఈ అహ్మదియేతరున్ని కూడ అహ్మదియ్యత్‌లో చేర్పించుటకు కారకుడయ్యెను. సదుద్దేశముతో ఇచ్చిన చందాలివి. వీటి ఫలితములు వెంటనే వెలువడును. ప్రియమైన ధనములో నుండి ఇచ్చిన ధన త్యాగము వలన ఒక సత్యమైన వ్యక్తి సంస్కరణకు కారణమయ్యెను. ఫలములిచ్చు వివిధ కారణములను అల్లాహ్ తఆలా ఈ విధముగా వినియోగించును.

ఇదే విధముగా సెనిగాల్ అమీర్ గారిట్లు వ్రాసిరి. మా జమాఅత్ ఒక సభ్యుడు ఉమర్ గారి తండ్రి అహ్మదియేతరులు. గనీ కనాకరి నుండి అనారోగ్యములో వచ్చిరి. ప్రాథమిక మందులు, చెకప్ తరువాత వైద్యులు ప్రోస్టేట్ శస్త్ర చికిత్స నిర్ధారించిరి. కాని తన తండ్రికి శస్త్ర చికిత్స చేయించేంత నగదు ఉమర్ దయాలు గారి వద్ద లేకుండెను. ఇంత పెద్ద రుణము తీసుకొనుట కూడ వారికి కష్టమయ్యెను. చాలా ఆందోళన చెందుచుండిరి. ఇట్లనిరి. అక్టోబర్ మొదటి వారము మొదలయ్యెను. ఖుత్బా జుమాలో నేను తహ్రీకె జదీద్ గురించి సూచించినాను. తదుపరి రోజు ఉమర్ గారు మిషన్ హౌజ్‌నకు వచ్చి, నా తహ్రీకె జదీద్ చందా రశీదు కట్ చేయగలరని అనిరి. అమీర్ గారిట్లు వ్రాసిరి. నాకు వారి స్థితులు తెలిసియుండెను. నేను వారితో ఇట్లంటిని. మీ పరిస్థితులు ఇట్లున్నవి. తండ్రి అనారోగ్యముతో యున్నారు. మీరీ త్యాగము ఎలా చేయగలరు. వారిట్లు తెలిపిరి. నిన్న ఖుత్బా ఇచ్చుచు ఇది అల్లాహ్ తఆలాతో వ్యాపారమని అనిరి. కనుక నేను వ్యాపారము చేయుటకు వచ్చినాను. అందుకే మీరు నా రశీదు కట్ చేయండి. వీరిట్లు తెలిపిరి. రెండు రోజుల తరువాత వారి తండ్రిని పరామర్శించుటకు నేను వారింటికి వెళ్లగా వారి తండ్రి బయట కుర్చీలో కూర్చొని యుండిరి. ఉమర్ కొంచెం సమయము తరువాత వచ్చి, ఇట్లు తెలిపిరి. నేడు నా వ్యాపారము సఫలమైనది. అల్లాహ్ తఆలా కృపానుసారము తండ్రి గారు పూర్తిగా స్వస్థత పొందినారు. ఎలాంటి నొప్పి లేదు. కొన్ని రోజుల తరువాత వైద్యులు మరల చెకప్ చేసి, ఎలాంటి ఆపరేషన్ అవసరం లేదని చెప్పిరి. ఈ సంఘటన తరువాత వారి తండ్రి కూడ బైఅత్ చేసిరి. కొన్ని సార్లు ఇలా తక్షణ వ్యాపారములు అల్లాహ్ తఆలా చేయుచుండును. గత వారములో మస్జిద్ ప్రారంభోత్సవ సందర్భమున కూడ నేనొక వ్యక్తి గురించి ఎలా అతను మస్జిద్ సేవకు ప్రాధాన్యతనిచ్చెను, తద్వారా అల్లాహ్ తఆలా అతని కొరకు భారీ నగదును ఎలా ఏర్పాటు చేసెనని ప్రస్తావించియుంటిని. బహుశ ఒక ప్రాపంచికుడు దీనిని అనుకోకుండా జరిగినదని భావించవచ్చును. కాని అల్లాహ్ తఆలాను విశ్వసించే వ్యక్తి నిశ్చయముగా ఇది అల్లాహ్ తఆలా కరుణించినాడని నమ్మును.

ఇదే విధముగా కాంగో కన్షాసాలోని ఒక జమాఅత్ Vunda mulunde ఒక అహ్మదీ మిత్రుడు అయ్యూబ్ kukondolo గారు ఇట్లనిరి. నేను గతంలో జమాఅత్ కార్యములలో పాల్గొనేవాడిని కాదు. నా కుమారుడు ఎల్లప్పుడు అనారోగ్యముతో యుండేవాడు. అతని చికిత్స కొరకు చాలా ఖర్చు అయ్యేది. ఇట్లనిరి. తరువాత లోకల్ కార్యవర్గములో నాకు ఆర్థిక కార్యదర్శి బాధ్యత అప్పగించిరి. నన్ను ఆర్థిక కార్యదర్శిగా నియమించినందున నా ఆర్థిక త్యాగము ఆదర్శవంతముగా యుండవలెనని నేను భావించినాను. నన్ను ఆర్థిక కార్యదర్శిగా నియమించినందున నా ధన త్యాగము ఇతరుల కంటే ఉత్తమముగా యుండవలెనని ఒక సుదూర ప్రాంతములో నివసించే, ఒక దేశములోని చిన్న ప్రాంతములోని ఒక నిరుపేదకు ఆలోచన కలిగెను. ఇట్లనిరి. క్రమం తప్పకుండా నేను చందా చెల్లించడం మొదలు పెట్టగా చందా శుభముతో నా పరిస్థితులు కూడ మారడం మొదలైనవి. జీవితము సంతృప్తి, శాంతితో గడవసాగినది. అల్లాహ్ తఆలా కృపానుసారము నా పుత్రుడు వ్యాధుల నుండి సురక్షితముగా యున్నాడు. ఇదంతా జమాఅత్ సేవ, ధన త్యాగముల ఫలితమని నేను భావించుచున్నాను.

కడుపు కోతతో త్యాగము చేయు సామెత వాడబడును. దీనిని విని యుంటారు. కాని ఇటువంటి కొన్ని సంఘటనలు ముందుకు రానిదే దీని వాస్తవికత వరకు మానవుడు చేరలేడు. నిరుపేదల త్యాగముల ప్రామాణికమును చూసి ఈ విషయములు అర్థమగును.

గెంబియాలో Yeeda గ్రామములోని ఒక మహిళ అహ్మదియ్యత్‌లో చేరిరి. తహ్రీకె జదీద్ గురించి వారికి చెప్పబడగా ఆ మహిళ ఇట్లనెను.

బియ్యము కొనుగోలు చేయుటకు మాత్రమే నా ఇంట్లో వంద డలాసి గలవు. బియ్యము పూర్తిగా అయిపోయినవి. ఆ మహిళ ఇంకను ఇట్లు తెలిపెను. తన కుటుంబమునకు గల ఆసరా అయిన ఆమె ఏకైక కుమారుడు రెండు సంవత్సరముల నుండి తప్పిపోయినాడు. అతడు మరణించియుంటాడని ప్రజలు అంటున్నారు. అతని సమాచారము ఏమాత్రం లేదు. మరల ఆ మహిళ ఇట్లనెను. సరే భుజించుటకు నేను ఏదో విధముగా రుణము తీసుకొందును. నా వద్ద నున్న ఈ నగదును తహ్‌రీకె జదీద్‌లో చెల్లిస్తాను. అల్లాహ్ తఆలా స్వయముగా నాకు ఏదో ఒక ఏర్పాటు చేయును. రెండు సంవత్సరముల నుండి తప్పి పోయిన ఆమె కుమారుడు ఈ సంఘటన జరిగిన మూడు రోజుల తరువాత తిరిగి వచ్చెను. తన వెంట 10 బియ్యం బస్తాలు తీసుకొచ్చెను. చాలా పెద్ద నగదు కూడ తీసుకొని వచ్చెను. ఆ బాలుడిట్లు తెలిపెను. అతడు తప్పి పోయిన ఈ కాలములో నిర్మాణ పని నేర్చుకున్నాడు. కనుక అతనికిప్పుడు నగరములో పెద్ద పెద్ద మంచి మంచి గుండు గుత్త పనులు లభించుచున్నవి మహిళ స్వయముగా ఇట్లు తెలిపెను. నేను చేసిన ఆ ధన త్యాగపు ఫలతమిది. కనుక నేను ఇక ముందు సదా పాల్గొంటాను.

దూరములో కూర్చున్నవారిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సృష్టించిన విప్లవము కాదా ఇది. నిశ్చయముగా అదే. తన ఆకలిని ఏమాత్రం లెక్క చేయని ఆ మహిళ విశ్వాస స్థితి ఎంత గొప్ప స్థాయికి చేరినది. ఆమెతో అల్లాహ్ తఆలా చేసిన వ్యవహారము కూడ చాలా ఆశ్చర్యకరమైనది.

మాలీ నుండి సంస్థ ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. సుమారు 80 సం॥ల వయసు గల ఒక మహిళ క్రమం తప్పకుండా చందా చెల్లిస్తారు. ఇంటి నుండి దాదాపు ఒక కిలో మీటరు దూరమున యున్న మిషన్ హౌజ్‌నకు నడిచి వచ్చినారు. వేసవి వలన ఇబ్బంది పడుచుండిరి. ఆయా దేశములలో వేడి కూడ తీవ్రముగా యుండును. మీరు నాకు చెప్పినచో నేనే వచ్చి చందా తీసుకునేవాడినని వారితో నేనన్నాను. వారిట్లు తెలిపిరి. నగదు త్యాగపు ప్రాముఖ్యత నాకు తెలిసినప్పటి నుండి దీని పుణ్యమును వృధా చేయకూడదని నేను భావించినాను. రిక్షా కొరకు ఖర్చులయ్యే పైసలను కూడ చందాలో ఇవ్వడానికి నేను నడిచి వచ్చినాను. సుదూర ప్రాంతములలో కూర్చున్న వారు వీరు. వ్యక్తిగత అనుభవముల నుండి గడిపి అల్లాహ్ తఆలా ఎలా అహ్మదీయుల విశ్వాసమును దృఢపరచును అది కూడ తెలిసిపోవును.

బెనిన్ ముఅల్లిమ్ గారిట్లు ఒక సంఘటన తెలిపినారు. ఒక జమాఅత్ సిన్వే పోతా (Sinwe kpota) సదర్ గారి ఉద్యోగము ఊడిపోయినది. కనుక వారు చాలా ఆందోళన చెందుచుండిరి. ఆ రోజులలోనే తహ్‌రీకె జదీద్ గుర్తు చేయబడెను. కొన్ని రోజుల తరువాత వారిట్లు తెలిపిరి. చందా గుర్తు చేయబడినప్పుడు నాకు చాలా ఆందోళన కలిగినది. చందా తహ్‌రీకె జదీద్ చెల్లించుట కొరకు ఏదో మార్గము చూపించమని నేను అల్లాహ్ తఆలాతో దుఆ చేసినాను. నేను రాత్రిని కూడ తీవ్ర వ్యాకులత చెందుచు గడిపినాను. ఉదయం ఫజర్ నమాజ్ ముగించుకొని సమీప గ్రామములో పని అన్వేషణకు వెళ్లిపోయినాను. అక్కడ నాకు పని మాత్రం ఏ దొరకలేదు. కాని ఒక వ్యక్తి తన పశువులను విక్రయించుటకు ఎక్కడికో పోవుచుండెను. నేను అతనికి కొంత సహాయము చేయగా అతడు నాకు ఐదు వందల ఫ్రాంక్ ఇచ్చెను. ఆ డబ్బులలోని రెండు వందల ఫ్రాంక్‌లతో ఆహార ధాన్యములు తీసుకున్నాను. వంద ఫ్రాంక్‌లు పాఠశాలకు వెళ్లే నా కుమారునికి ఇచ్చినాను. మిగతా రెండు వందల ఫ్రాంక్‌లను చందాలో కట్టి వేసినాను. వారిట్లు తెలిపిరి. ఈ చిన్న త్యాగము వలన అల్లాహ్ తఆలా ఎలా కరుణించినాడనగా నాలుగు రోజుల తరువాత వారికి పని దొరికినది. ఇంత త్వరగా ఇంత మంచి పని లభించుట కేవలం అనుకోకుండా జరిగినది కాదు. అల్లాహ్ తఆలా అనుగ్రహము మాత్రమే. ఈ సంఘటనలు ఆఫ్రికాకు చెందినవి.

**భారత దేశము** నుండి కూడ వారి ఇన్స్‌పెక్టర్ తహ్‌రీకె జదీద్ ఇట్లు వ్రాసిరి. **ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రముల ఇన్స్‌పెక్టర్ షహాబుద్దీన్** గారిట్లు వ్రాసిరి. హైద్రాబాద్‌లో ఒక మిత్రులు ఒక పేద కుటుంబమునకు చెందినవారు. వారు తమ వ్యాపారమును 20 వేల రూపాయలతో ప్రారంభించిరి. ఒక చిన్న దుకాణము నడుపుచున్నారు. నమాజ్ సమయములలో దుకాణము మూసివేస్తారు. ఇది నిజమైన విశ్వాసి స్థాయి. అందుకే వ్యాపారము మూసివేస్తారు. ఇట్లనిరి. సంవత్సరములోని ఒక నెల ఆదాయమును పూర్తిగా తహ్‌రీకె జదీద్ చందాలో చెల్లిస్తారు. ఈ సంవత్సరం కూడ వారు తహ్‌రీకె జదీద్‌లో 60 వేల రూ॥లు చెల్లించినారు. అద్దె గృహములో నివసించుచున్నారు. (ఇన్స్‌పెక్టర్) గారిట్లు తెలిపిరి. ఒక రోజు నేను వారితో మీరు తమ స్వంత గృహమును కొనుగోలు చేయగలరని అన్నాను. అందుకు ఎలా నడుచుచున్నదో అలాగే నడవనివ్వండి. ప్రపంచము వినాశము వైపు వెళ్లుచున్నది. ధనము కూడబెట్టాల్సిన అవసరమేమున్నది. నేను అల్లాహ్ తఆలా మార్గములో ఎందుకు ఖర్చు చేయకూడదని వారనిరి.

ఇదే విధముగా పాకిస్థాన్ నుండి నాయిబ్ వకీలుల్ మాల్ గారిట్లు వ్రాసిరి. సియాల్‌కోట్‌లోని ఒక యువకునితో కలిసినాను. వారి వాగ్దానము 15 వేల రూ॥లు యుండెను. 15 వేల రూ॥ల నుండి ఒక లక్ష రూ॥లు చేయగలరని వారితో అనగా వారు ఒక లక్ష రూ॥లు చేసిరి. బూట్లను విదేశాలకు పంపు వ్యాపారమును వారు ప్రారంభించిరి. ఇట్లనిరి. మొదట ఐదు వేల రూ॥ చందా ఇచ్చేవారు. అనంతరం 10 వేల రూ॥ ఇచ్చిరి. ఇంకా పెంచిరి. 15 వేల నుండి ఇప్పుడు ఒక లక్ష రూ॥ చేసిరి. చందాల శుభముతో వారు అద్దెకు తీసుకున్న ఫ్యాక్టరీని ఇప్పుడు వారు సొంతంగా కొన్నారు. వ్యాపారము కూడ చాలా మంచిగైనది.

ఇండోనేషియా నుండి మన ముబల్లిఘ్ గారిట్లు వ్రాసిరి. అక్కడి ఒక వ్యక్తి ఇట్లనెను. నా వద్ద మోటర్ సైకిల్ యున్నచో నా కుమారునితో కలిసి జుమా చదువుటకు నాకు సౌలభ్యము కలుగును. దుఆ చేయుచు క్రమం తప్పకుండా చందా చెల్లించగలరని మన ముబల్లిఘ్ వారికి చెప్పెను. ఆ తరువాత వారు తన చందా తన కుటుంబ చందా తహ్‌రీకె జదీద్ చెల్లించడం మొదలు పెట్టిరి. ఇట్లనిరి. కొద్ది కాలములోనే అల్లాహ్ తఆలా కరుణించెను. తద్వారా మోటర్ సైకిల్ కొనుగోలు చేసే అనుగ్రహము లభించినది. ఇప్పుడు ఈ కుటుంబములో ఒక్కటి కాదు మూడు మోటర్ సైకిళ్లు యున్నవి. వారు వసియ్యత్ కూడ చేసినారు, ఆదాయము కూడ పెరిగిపోయినది.

ఇక్కడ కెనడాలో కూడ కొందరున్నారు. వారి గురించి అమీర్ గారిట్లు వ్రాసిరి. వెయ్యి డాలర్ల చందా యుండగా పెంచి ఐదు వేల డాలర్ల వాగ్దానము చేసినారు. అల్లాహ్ తఆలా కృపానుసారము చెల్లించినారు కూడ. అల్లాహ్ తఆలా శుభములను పొందుటకు ఆరంభములోనే చెల్లించినారు. మస్జిద్ కొరకు కూడ వారు 20 వేల డాలర్లు చెల్లించినారు. ఇదే విధముగా ఇక్కడ కూడ కొన్ని విశ్వాసపూరిత సంఘటనలు జరిగినవి. కెనడాలోని ఒక మహిళ ఇట్లు తెలిపెను. నా వాగ్దానము వెయ్యి డాలర్లు యుండెను కాని డబ్బులు లేకుండెను. సాయంత్రం భర్త ఫోన్ చేసి ఫలానా వ్యక్తి డబ్బులిచ్చినాడు, చెక్ ఇచ్చినాడని చెప్పిరి. ఒక వెయ్యి డాలర్ల చెక్ కావచ్చునని నేనన్నాను. నీకెలా తెలుసునని వారన్నారు. ఎందుకనగా తహ్‌రీకె జదీద్ చందా చెల్లించాలని నాకు ఆందోళన కలుగుచుండెను. ఒక వెయ్యి డాలర్లే చెల్లించవలసి యున్నది. అల్లాహ్ తఆలా ఈ ఏర్పాటు చేసినందున ఇంతే నగదు యుండవచ్చునని నాకు ఆలోచన కలిగినది.

ఇదే విధముగా ఐరోప దేశముల సంఘటనలు గలవు. ఇక్కడ క్రొత్త అహ్మదీయులగుచున్నారు. క్రోషియా ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. బీదత్వము వలన ఉద్యోగుల అవకాశములు చాలా తగ్గినవి. ఒక పెద్ద జనాభా నిరుద్యోగముతో యున్నారు. తమ బంధువుల నుండి ఏదేని నగదు లభించినచో లేదా ఒకటి రెండు రోజుల పని దొరికినచో పూట గడుపుకుంటారు. పెద్ద వయస్కులైన ఒక అహ్మదీయ మిత్రులున్నారు. వారికి

**ఇహపరలోకములో క్షేమమును యాచించు దుఆ**

హజ్రత్ మూసా అలైహిస్సలాం తమ జాతి కొరకు ఈ దుఆ చేసిరి.

وَاكْتُبْ لَنَا فِي هٰذِهِ الدُّنْيَا حَسَنَةً وَّفِي الْآخِرَةِ إِنَّا هُدْنَا إِلَيْكَ

మా కొరకు ప్రపంచములో కూడ, పరలోకములో కూడ పుణ్యమును వ్రాయుము. నిశ్చయముగా మేము నీ వద్దకు (క్షమాపణ కోరుచు) వచ్చిన వారము.

(అల్ ఆరాఫ్:157)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబీకులు: హైద్రాబదాద్

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్ 9949356387 9949146660

Love for All Hatred for None



**మస్రూర్ హోటల్**

టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.

నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

**అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.**

జమాఅత్ సేవ చేయు ఉత్సాహము చాలా గలదు. తమ సమయమును మొత్తం సుమారు జమాఅత్ పనులకే కేటాయిస్తారు. జమాఅత్ పని చేయనప్పుడు ఏదో ఒక రకంగా జమాఅత్‌కు లబ్ది చెందేలా పని చేయుచుంటారు. సుమారు ఒక సంవత్సరం నుండి వారు రిసైక్లింగ్ వారికిచ్చినచో కొంత నగదు లభించునని ఖాళీ (can) క్యాన్లను జమ చేయుచున్నారు. సంవత్సరమంతా వారీ ఈ (can) క్యాన్లను జమ చేసి, రిసైక్లింగ్ వారికిచ్చినారు. ఈ పని చేసినందుకు సంవత్సరమంతా వారికి ముప్పై డాలర్లు మాత్రమే లభించినవి. వాటిని తీసుకొని వారు నేరుగా మిషన్ హౌజ్ వచ్చి, నా చందా తహ్రీకె జదీద్ వాగ్దానము యున్నది, దానిని పూర్తి చేయాలంటూ వాటిలోని పది డాలర్లను చందాలో ఇచ్చిరి. ఈ విధముగా వారు సంవత్సరమంతా కష్టపడి సంపాదించిన దానిలో నుండి మూడవ వంతు (1/3) జమాఅత్‌నకు చెల్లించినారు.

జర్మనీ తహ్రీకె జదీద్ కార్యదర్శి ఇట్లు వ్రాసిరి. తన పేరు వెల్లడించని ఒక మహిళ యున్నారు. తహ్రీకె జదీద్ కార్యాలయమునకు వచ్చి, తమ ఆభరణములు మొత్తం తహ్రీకె జదీద్‌లో చెల్లించిరి. ఆభరణములు ఎన్ని యుండెననగా బల్ల మొత్తం ఆభరణములతో నిండిపోయినది. బంగారపు గొలుసులు, ఉంగరములు, గాజులు చాలా సంఖ్యలో యుండెను. నా త్యాగము కేవలం అల్లాహ్ తఆలా కొరకే అగుటకు నా పేరు తెలుపకూడదని వారనిరి. ఆభరణములు స్త్రీ బలహీనత. కాని అహ్మదీ స్త్రీలు మాత్రమే ఇలాంటి త్యాగములు చేయుచున్నారు.

ఒక అహ్మదీ మహిళ ఇక్కడ కూడ నాతో భేటి అయినారు. నేను నా ఆభరణములను మొత్తం చందాలో మస్జిద్ ఫండ్‌లో లేదా మరొక దానిలో ఇచ్చివేసినాను. కాని నా అత్తగారి కుటుంబీలకు ఇది నచ్చ లేదు. నీవెందుకు ఇచ్చినావని వివిధ రకాలుగా సూటి పోటి మాటలంటున్నారు. తన కొరకు త్యాగము చేయువారిని అల్లాహ్ తఆలా నొసంగును. అల్లాహ్ తఆలా కొరకు త్యాగము చేసిన ఈ మహిళను అల్లాహ్ తఆలా నొసంగును. ఇన్షాఅల్లాహ్. చాలా ఇచ్చును. కాని వారిని లేదా మరెవ్వరినైనా ధన త్యాగము చేయుట నుండి నివారించేవారు చింతన పడవలెను. ధనమును ప్రసాదించేవాడు కూడ అల్లాహ్ తఆలాయే. కృతఘ్నుత చేసినచో తిరిగి తీసుకునేవాడు కూడ అతడే. ఇటువంటి ఆలోచనలు ఎవరి హృదయములో వచ్చుచున్నవో వారు తరచుగా ఇస్తిగ్ఫార్ చేయవలెను.

రష్యాలో కూడ చాలా సంఘనలు జరిగినవి. ఒక మిత్రులు లీనార్ గారిట్లనిరి. వారి స్థితులు చాలా ఇబ్బందికరంగా యుండెను. అద్దె ఫ్లాట్‌లో నివసించేవారు. అనేక ఆర్థిక కష్టములలో చిక్కుకొని యుండిరి. కాని తమ స్థోమతి ప్రకారము తమ అనివార్య చందాలు, చందా తహ్రీకె జదీద్ క్రమం తప్పకుండా చెల్లించేవారు. ఈ మిత్రులు ఇట్లనిరి. చందా శుభముతో వైద్య కళాశాల (చదువు) ముగియగానే నా భార్యకు ప్రభుత్వ ఉద్యోగం లభించినది. పిల్లల నివాసము కొరకు ప్రభుత్వము రుణం కూడ అందించినది. ఆర్థిక స్థితులు ఇప్పుడు గతం కంటే చాలా మెరుగైనవి. అల్లాహ్ కృపానుసారము ఇప్పుడు మా వద్ద రెండు వాహనములు కూడ యున్నవి. ఇంకా వీరిట్లనిరి. ఇదంతా అల్లాహ్ తఆలా అనుగ్రహము, చందా చెల్లించిన ఫలితమే. గతంలో మేము చాలా ఇబ్బందికర పరిస్థితుల లో కూడ చందా చెల్లించుచు వచ్చినాము. ఇప్పుడు అల్లాహ్ తఆలా చాలా వసతులు ప్రసాదించినాడు. ఇప్పుడు రష్యాలో కూర్చున్న ఈ ఒక వ్యక్తిని కూడ అల్లాహ్ తఆలా అనుగ్రహించుచున్నాడు. ఆఫ్రీకా నివాసిని కూడ అనుగ్రహించుచున్నాడు. ఇండోనేషియా వాసికి కూడ ప్రసాదించుచున్నాడు. ఇతర దేశములలో కూడ, యూరప్‌లో కూడ, ప్రేమికుల జమాఅత్‌ను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ప్రసాదించు వాగ్దానము అల్లాహ్ తఆలా చేసినాడనుటకు ఇదొక సాక్ష్యము. అల్లాహ్ తఆలా వైపు పరుగెత్తు వారిని అల్లాహ్ తఆలా విశ్వాసములో కూడ పెంచును.

ధన త్యాగము వలన కలిగిన అల్లాహ్ తఆలా శుభముల అనేక సంఘటనలు నా వద్దకు వచ్చినాయి. అందులోని ఎన్నిటిని ఎన్నుకోవాలో నాకు కష్టమై యుండెను. కొన్నిటిని మాత్రమే నేను తెలిపినాను. నేను చెప్పినట్లు సుమారు ప్రతి దేశములో నివసించేవారితో అల్లాహ్ తఆలా వ్యవహారము ఈ విధముగానే యున్నది. అల్లాహ్ తఆలాను నమ్ముచు అతని కొరకు త్యాగము చేసినవారికి అల్లాహ్ అనంతముగా ప్రసాదించును. త్యాగము చేయువారిని అల్లాహ్ తఆలా ఎలా అనుగ్రహించుచున్నాడోనను ఈ ఒక్క విషయమే సత్యాన్వేషులకు సాక్ష్యముగా అహ్మదియ్యత్ సత్యమునకు సరిపోవును. ఎందుకనగా ఈ చందాలు అల్లాహ్ తఆలా ధర్మ ప్రచారము కొరకు ఖర్చు చేయబడును.

నిస్సందేహముగా పేద దేశముల వారు చందా చెల్లిస్తారు. కాని వారి ఖర్చులు వారి చందాల కంటే చాలా ఎక్కువున్నవి. అందుకే ధనిక దేశములు ఇచ్చిన చందాలను కేంద్రము తమ బడ్జెట్ పూర్తి కాని దేశములలో ఖర్చు చేయును. వందలాది పాఠశాలలు, డజన్ల కొద్ది ఆసుపత్రులు, వందలాది మిషన్ హౌజెలు, వందలాది మస్జిదులు ప్రతి సంవత్సరం నిర్మించబడుచున్నవి. వాటి కొరకు నగదు అవసరముండును. తహ్రీకె జదీద్, వఖ్ఫె జదీద్ చందాతో వాటిని పూర్తి చేయబడును. ఇదే విధముగా ఎమ్.టి.ఏ. కొరకు కూడ కొన్ని మిలియన్ల డబ్బు ఖర్చు అగును. నిశ్చయముగా సంస్కరణ విభాగములో, ఎమ్.టి.ఏ. విభాగములో కూడ ప్రజలు చందా చెల్లిస్తారు. కాని ఖర్చులు వాటి కంటే చాలా ఎక్కువ అగుచుండును.

ఎమ్.టి.ఏ. గురించి కూడ నేనిట్లు చెప్పదలచుకున్నాను. పరిశీలన ప్రకారము ఎమ్.టి.ఏ. ఎంత వరకు వినాలో అంత వినడం లేదు. కనీసం నా ఖుత్బాలను కూడ ప్రత్యక్ష ప్రసారంలో వినరు. జమాఅత్ సంస్కరణ కొరకు జమాఅత్ ఇంత అధిక ధనము ఖర్చు చేయుచున్నది. సమయ భేదం యున్నను ఖుత్బా (repeat) తిరిగి ప్రసారం అగును. దానిని వినవలెను. అనేక మంది ఇతరులు విని మేము జమాఅత్‌లో లేము. కాని మీ ఖుత్బాలు వింటున్నామని నాకు వ్రాస్తారు.

దీనిని ఖిలాఫత్‌తో జమాఅత్ సంబంధము కలిగియుండుటకు అల్లాహ్ తఆలా ఒక సాధనముగా చేసెను. ఇంట్లో మీరు ఇటు వైపు శ్రద్ధ చూపనిచో మీ సంతానము క్రమ క్రమంగా వెనుకడుగు వేయడం మొదలు పెట్టును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో చేయబడిన వాగ్దానములను అల్లాహ్ తఆలా తప్పక పూర్తి చేయును. ఇన్ షాఅల్లాహ్! వినమ్రులు కూడ వచ్చుదురు. క్రొత్తగా చేరినవారిలో వినమ్రత ఎంత ఎక్కువ యున్నదో మీరు చూచినారు. కాని క్రొత్తగా వచ్చినవారు మొత్తం తీసుకెళ్లగా మా తల్లిదండ్రులు, తాత ముత్తాతలు అనుచరులు, మేము పాత అహ్మదీయులమని గర్వపడుచూ పాత అహ్మదీయులు యుండిపోకూడదు. అల్లాహ్ తఆలాకు ఎవరితో బంధుత్వము లేదు. పాతవారు తమను తాము దూరము చేసుకున్నచో తాతముత్తాతలు లేదా బంధువులు అనుచరులైనను ఎలాంటి ప్రయోజనం లేదు. పశ్చాత్తాపము మొదలు కాక ముందే తమను తాము ఖిలాఫత్‌తో జోడించుము. ఇందుకు ఉత్తమ సాధనమైన ఎమ్.టి.ఏ.ను అల్లాహ్ తఆలా ప్రసాదించెను. దానిని వినియోగించుము. ఇతర మంచి కార్యక్రమాలు కూడ ఎమ్.టి.ఏ.లో ప్రసారమగుచుండును. కనీసం ఖుత్బాలను తప్పక వినుము. మురబ్బి గారు ఖుత్బా సారాంశము మాకు వినిపించినారు. అందుకే ఏమి చెప్పబడెనో మాకు తులుసునుట సరిపోదు. సారాంశము వినుటలో మొత్తం వినుటలో చాలా వ్యత్యాసము గలదు.

నేను చెప్పినట్లు ఇప్పుడు నేను తహ్రీకె జదీద్ నూతన సంవత్సరమును ప్రకటించుచున్నాను. పాత సంవత్సరం ముగుస్తున్నది. నూతన సంవత్సరమును ప్రకటించుచున్నాను. నాకు తెలిసినంత వరకు కెనడా నుండి మొదటి సారి ఈ ప్రకటన చేయబడుచున్నది.

అహ్మదియ్య జమాఅత్‌పై ఇది అల్లాహ్ తఆలా అనుగ్రహము. ఇదెంతో విశాలమైనది. క్రీ.శ. 1934లో జమాఅత్‌ను నామరూపాల్లేకుండా చేస్తామని ఇహ్రార్ (ఒక వర్గము) ప్రగల్బాలు పలుకుతుండెను. ఖాదియాన్ పునాదులను పెకిలివేస్తామని ప్రకటించుచుండెను. అప్పుడు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు తహ్రీకె జదీద్‌ను ప్రకటించి ప్రపంచవ్యాప్తముగా ప్రచారకులను పంపు ప్రణాళిక రచించుచుండిరి. ప్రచారము కొరకు ఒక నిర్దిష్టమైన ప్రణాళిక రూపొందించిరి. నేడు అల్లాహ్ తఆలా కృపానుసారము ప్రపంచములోని ప్రతి దేశములో జమాఅత్ పరిచయం గలదు. 209 దేశములలో జమాఅత్ స్థాపించబడినది. నేడు జమాఅత్‌పరంగా ఒక్క అహ్మదియ్య జమాఅత్ మాత్రమే గలదు. దీనిపై ఎన్నడు సూర్యుడు అస్తమయం కాడు. ఒకప్పుడు ఇహ్రారీలు ఖాదియాన్ నుండి అహ్మదియ్యత్ పిలుపును అంతము చేస్తామని మాట్లాడుచుండిరి. ఇప్పుడు ప్రపంచములోని ఒక మూల నుండి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సందేశమును అతని ఒక దాసుడు, సాధారణ సేవకుడు ప్రపంచమంతటా అందించుచున్నాడు. అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన వాగ్దానము ఎంతో గొప్పగా పూర్తి అగుచున్నది. ఈ విషయములు తమపై కొన్ని బాధ్యతలను మోపుచున్నవని ప్రతి అహ్మదీ గుర్తుంచుకోవలెను. ఈ బాధ్యతను నిర్వర్తించుట మీ అందరి కర్తవ్యము. అల్లాహ్ తఆలా ఇందుకు అనుగ్రహించుగాక!

ఇప్పుడు నేను తహ్రీకె జదీద్ నూతన సంవత్సరమును ప్రకటించుచున్నాను. గత సాంప్రదాయము మేరకు కొన్ని అంకెలు, వివరములు కూడ తెలుపుతాను. అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ సంవత్సరం 31 అక్టోబర్‌తో ముగిసినది. ఇది 82వ సంవత్సరం అయియుండెను. నేను ప్రకటించిన సంవత్సరం 1 నవంబర్ నుండి 83వ సంవత్సరంగా మొదలైనది.

అల్లాహ్ తఆలా కృపానుసారము అందిన నివేదిక ప్రకారము తహ్రీకె జదీద్ ఆర్థిక వ్యవస్థలో ఈ సంవత్సరం విశ్వవ్యాప్త అహ్మదియ్య జమాఅత్ ఒక కోటి తొమ్మిది లక్షల 33 వేల పౌండ్ స్టెర్లింగ్‌లను త్యాగము చేయు అనుగ్రహము పొందినది. అల్‌హందులిల్లాహ్. ఈ వసూలు గత సం॥ కంటే 17 లక్షల 17 వేల పౌండ్లు అధికం.

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
Vol.1. Thursday 15 Dec 2016 Issue No.41

MANAGER
NAWAB AHMAD
Tel : (+91)-1872-224757
Mobile. : (+91) 94170-20616
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

జమాఅతుల పొజిషన్‌ను బట్టి పాకిస్తాన్ ఎల్లప్పుడు ప్రథమ స్థానంలోనే యున్నది. దానిని విడిచి జర్మనీ మొదటి స్థానం, ఇంగ్లాండ్ ద్వితీయ స్థానం, అమెరికా తృతీయ స్థానం, కెనడా 4వ స్థానం, భారత్ 5వ స్థానం, ఆస్ట్రేలియా 6వ స్థానం, మిడిల్ ఈస్ట్‌లోని ఒక జమాఅత్ 7వ స్థానం, ఇండోనేషియా 8వ స్థానంలో, మిడిల్ ఈస్ట్‌లోని మరొక జమాఅత్ 9వ స్థానంలో, ఘానా 10వ స్థానంలో, స్విట్జర్‌ల్యాండ్ 11వ స్థానంలో నిలిచినవి. స్విట్జర్‌ల్యాండ్ చందా సగటున చాలా ఎక్కువ యుండును. అందుకే దాని పేరు వ్రాసుకున్నాను. లేనిచో అసలు పట్టిక పది వరకే యుండును.

సగటు చెల్లింపు పరంగా అమెరికా ప్రథమ స్థానంలో యుండగా తరువాత స్విట్జర్‌ల్యాండ్, మరల యు.కె., మరల ఫిన్‌ల్యాండ్, మరల సింగాపూర్, మరల జర్మని, స్వీడన్, నార్వే, జాపాన్, కెనడా. వాస్తవానికి వీటి కంటే ముందు మిడిల్ ఈస్ట్ జమాఅతులు యున్నవి. వాటి పేరును మనము ప్రస్తావించము. ఆ జమాఅతులు వీటి కంటే పైన యున్నవి.

ఆఫ్రికన్ దేశములలో వసూలు పరంగా ముందున్న వాటిలో మారిషస్ మొదటి స్థానంలో, మరల ఘానా, మరల నైజేరియా, మరల గేంబియా, మరల సౌత్ ఆఫ్రికా, మరల బోర్కినాఫాసు, మరల కేమరూన్, సీరాలియోన్, లైబేరియా, తన్జానియా, మాలీ.

పాల్గొన్న వారి సంఖ్యలో అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ సంవత్సరం 90 వేల మంది క్రొత్తగా చేరినారు. మొత్తం 14 లక్షల 4 వేల కంటే అధికముగా చేరినారు. ఇందులో కూడ జరిగిన ప్రయత్నములో బేనిన్ ఎక్కువ ప్రయత్నించినది. నైజేరియా చేసినది. మాలీ చేసినది. బోర్కినాఫాసు, ఘానా, లైబేరియా, కేమరూన్ చేసినవి. ఇటు వైపు ప్రపంచములోని ప్రతి చోట శ్రద్ధ వహించవలసిన అసవరమున్నది.

అల్లాహ్ తఆలా దయానుసారము ప్రథమ కార్యాలయములోని ఖాతాలన్ని కొనసాగుచున్నవి. వారి కొందరి బంధువుల తరపున లేదా కొందరు ఇంకా జీవించి యున్నారు. కనుక వారి తరపున ఇందులో చందా వచ్చుచున్నది.

పాకిస్థాన్‌లో గల మూడు పెద్ద జమాఅతులలో ప్రథమ లాహోర్, ద్వితీయ రబ్వా, తృతీయ కరాచి వచ్చినవి. అనంతరం వసూలు పరంగా పది నగర జమాఅతులలో మొదట ఇస్లామాబాద్, మరల ముల్తాన్, మరల కోయిటా, పిశావర్, గూజ్రాన్‌వాలా, హైద్రాబాద్, హాఫిజాబాద్, మియానవాలి, కోట్లీ, ఖేనేవాల్, బహావల్‌పూర్.

అధిక త్యాగము పరంగా పాకిస్థాన్‌లోని మొదటి పది జిల్లాలు. బీదత్వము యున్నను పాకిస్థాన్ చందాలు గొప్ప ప్రామాణికములో గలవు. ప్రథమ సియాల్కోట్, మరల ఫైసలాబాద్, మరల సర్గోధా, గుజ్రాత్, ఉమర్ కోట్, ఓకాడహ్, నూరూవాల్, మీర్ పూర్ ఖాస్, టోబ టేక్ సింగ్, మన్డీ బహావుద్దీన్, మీర్ పూర్, పాకిస్థాన్ కశ్మీర్.

జర్మనీలోని మొదటి పది జమాఅతులు. రూయిడ్ మార్క్ Rdemark, నూయిస్, వైన్ గార్డెన్ Weingarten, రౌన్ హేమ్ సౌథ్ rainham south, ఫ్లోర్జ్‌హాయిమ్ Flrsheim, లింబర్గ్ Limburg, కోలోన్ Colongne, కోబ్లెన్జ్ Koblenz, నిదా Neida, మహ్దీఆబాద్.

మొదటి స్థానంలో నిలిచిన వీరి పది లోకల్ జమాఅతులు. హేంబర్గ్, మరల ఫ్రంక్‌ఫర్ట్, మరల గ్రాస్ గ్రావ్, మోర్ ఫీల్డన్ వాల్డోర్‌ఫ్, వేజ్‌బావన్, మరల డిట్సన్‌బాఖ్, మరల ఆఫెన్‌బాఖ్, మరల మన్‌హాయిమ్, మరల డామ్‌స్టెడ్, మరల రెడ్ షిటెడ్.

మొత్తం చెల్లింపుల పరంగా ఇంగ్లాండ్ మొదటి ఐదు రీజన్లు. లండన్ బి, మరల లండన్ ఏ, మరల మిడ్‌ల్యాండ్స్, మరల నార్త్ ఈస్ట్, మరల సౌత్ రీజన్.

చెల్లింపుపరంగా మొదటి పది పెద్ద జమాఅత్‌లు ఇట్లు గలవు. ప్రథమ స్థానం మస్జిద్ ఫజల్, మరల వూస్టర్ పార్క్, మరల గ్లాస్గో, మరల బర్మింగమ్ సౌత్, మరల న్యూ మోల్డన్, మరల బ్రెడ్ ఫోర్డ్, మరల ఇస్లామాబాద్, మరల జలింగమ్, మరల (mosue) మోస్క్ వెస్ట్, మరల వింబుల్డన్ పార్క్.

మొత్తం చెల్లింపులు పరంగా అక్కడి మొదటి ఐదు రీజన్లు. సౌత్ వెస్ట్, మరల ఇస్లామాబాద్, మరల స్కాట్‌ల్యాండ్, మరల మిడ్ ల్యాండ్స్, నార్త్ ఈస్ట్. పెద్ద జమాఅత్‌లు ఇట్లు గలవు. బ్లోమ్లె ఆండ్ ల్యూషియమ్, Leamington Spa, ఇస్లామాబాద్, Scunthorpe, బర్మింగమ్ సౌత్, వూస్టర్ పార్క్, జలింగమ్, బోరన్ మత్ ఆండ్ సౌత్ హేమ్టన్, మస్జిద్ ఫజల్ మోసిక్ వెస్ట్.

వసూలు పరంగా కెనడాలోని లోకల్ అమారత్లు. పీస్ విలేజ్ మొదటి స్థానంలో యుండగా ద్వితీయ స్థానంలో వాన్ నిలిచినది. మరల కేల్గిరి, మరల బ్రామ్టన్, మరల వేంక్‌వూర్, మరల మసీసాగా. కెనడా జమాఅత్‌లలో వసూలు పరంగా ఎడ్మిన్టన్ వెస్ట్ మొదటి స్థానంలో యున్నది. మరల దర్‌హమ్, మరల సిస్కాటౌన్ సౌత్, సిస్కాటౌన్ నార్త్, మిల్టన్ ఈస్ట్, ఆటో ఓయెస్ట్, ఆట్వా ఈస్ట్, మరల రిజైనా. లాయిడ్ మినిస్టర్ జమాఅత్ కూడ మంచి చురుకైన జమాఅత్ అని నేను భావించియుంటిని. సదర్ గారు కూడ ఎంతో చురుకుగా పని చేయుచున్నట్లు కనిపించిరి. అక్కడి ప్రజల ఆర్థిక స్థితి కూడ చాలా మంచిగున్నదని నాకు తెలుపబడెను. కాని వారు ఏ పొజిషన్ దక్కించుకోలేదు.

అన్ని విధాలా అమెరికా జమాఅతులు. సిలికాన్ వ్యాలి, మరల ఓష్ కోష్ ద్వితీయ స్థానంలో, మరల డిట్రయిట్, మరల సెయిటల్, మరల యార్క్, మరల సెంట్రల్ వర్జీనా, లాస్ ఏంజలిస్, మరల సిల్వర్ స్ప్రింగ్, మరల సెంట్రల్ జర్సీ, షికాగో సౌత్ వెస్ట్, మరల లాస్ ఏంజలిస్ వెస్ట్.

ఇండియాలోని మొదటి 10 జమాఅతులు. (1) కరులాయి (కేరళ) (2) కాలికట్ (కేరళ) మరల (3) హైద్రాబాద్ (తెలంగాణ) మరల (4) పత్తాపిరియమ్ (కేరళ) మరల (5) ఖాదియాన్ మరల (6) కన్నా నూర్ టౌన్ (కేరళ) మరల (7) పైంగాడి (కేరళ) మరల (8) ఢిల్లీ మరల (9) కలకత్తా (బంగాల్) మరల (10) సూలూర్ (తమిళనాడు).

ఇండియాలోని మొదటి 10 రాష్ట్రములు. వీటిలో మొదటి నంబరున (1) కేరళ మరల (2) కర్ణాటక మరల (3) ఆంధ్ర ప్రదేశ్ మరల (4) తమిళనాడు మరల (5) జమ్మూకాశ్మీర్ మరల (6) ఒడిశా మరల (7) పంజాబ్ (8) బంగాల్ (9) ఢిల్లీ (10) మహారాష్ట్ర. కొన్ని సంవత్సరముల నుండి ఇండియాలో చాలా అభివృద్ధి జరుగుచున్నది. గతములో ఇక్కడ చాలా వెనుకబడి యుండిరి.

ఆస్ట్రేలియా మొదటి పది జమాఅతులు. అల్లాహ్ తఆలా కృపానుసారము ఇక్కడ కూడ ప్రజలు ముందడుగు వేయుచున్నారు. మెల్‌బోర్న్ బేరూక్, మరల కాసిల్ హిల్, మరల ఏక్ట్ కేంబ్రా, మరల మార్జన్ పార్క్, మరల బర్జ్‌బన్, లోగన్, పెజిత్, మెల్‌బోర్న్ లాంగ్ వారన్, ఎడిలేడ్ సౌథ్, పలంప్టన్, మెల్‌బోర్న్ ఈస్ట్.

ఇదే విధముగా సగటు చెల్లింపు ప్రకారము మొదటి పది జమాఅతులు. తస్మానియా, బర్జ్‌బన్ నార్త్, ఏక్ట్ కేంబ్రా, సిడ్నీ మెట్రో, డార్విన్ పేటామీట్రా, మెల్‌బోర్న్ బేరూక్, పర్థ్, మార్జన్ పార్క్, కాసిల్ హిల్.

పాల్గొన్న వీరందరి ధనములు, జీవితములలో అల్లాహ్ తఆలా అనంత శుభము కలిగించుగాక! వారి త్యాగములను ఆమోదించుగాక! భవిష్యత్తులో కూడ అహమహమికతో త్యాగము చేయుటకు అనుగ్రహించు గాక! ఖిలాఫత్‌తో వారికి గట్టి సంబంధము ఏర్పాటు చేయుగాక!

(ఆమీన్).

☆☆☆




Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz